దమ్ముంటే రాజీనామా చేయాలి

- డీసీసీబీ చైర్మన్‌కు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గణేశ్ యాదవ్ డిమాండ్

మాట్లాడుతున్న గణేశ్ యాదవ్

జైనథ్, జనవరి 19 : ఆదిలాబాద్ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి తన పదవికి రాజీనామా చేసిన తర్వాతే కాంగ్రెస్‌లోకి వెళ్లాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గణేశ్ యాదవ్ డిమాండ్ చేశారు. జైనథ్‌లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ మంత్రి జోగు రామన్న భిక్షతో రెండుసార్లు ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, ఒక్కసారి డీసీసీబీ చైర్మన్‌గా పదువులు అనుభవించినట్లు విమర్శించారు. ఈ పదవుల కోసం జోగు రామన్న ఎన్ని డబ్బులు తీసుకున్నారో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు జైనథ్ మండల సర్పంచులు, జడ్పీటీసీలను వెంట తీసుకువెళ్లడం సరికాదన్నారు. ఈ సమావేశంలో జైనథ్ ఏజీకే డైరెక్టర్ అడెల్లు, జైనథ్ సర్పంచ్ డీ దేవన్న, బీఆర్ఎస్ నాయకులు కోవ ప్రభాకర్, డీ భూమన్న, డీ స్వామి, బీ చిన్న మల్లేశ్ పాల్గొన్నారు.

ఎస్టీ ప్రయోజనాలు నిలిపివేయాలి

పీవో చాహత్ బాజ్‌పాయ్‌కి వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

ఉట్నూర్, జనవరి 19 : రాష్ట్రంలోని లంబాడీలకు ఎస్టీ ప్రయోజనాలు తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఆడ శంకర్, ప్రధాన కార్యదర్శి సెడ్మకి రామారావ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పీవో క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంత లంబాడీలకు గిరిజన హోదా కల్పించిన పద్ధతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 3002 ప్రకారం లేదని, 108/1976 హైకోర్టులో, సుప్రీంకోర్టులో కేసు పెట్టామన్నారు. కేసు సుప్రీం కోర్టులో ఉన్నందున ఎస్టీ ప్రయోజనాలు తాత్కాలికంగా నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెడ్మకి భగవంత్‌రావ్, ఓమేశ్వర్, జైతు, శంభు, మారుతి, జాలీంషావ్, గోవిందరావ్, గంగారాం, ప్రభు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

ఎదులాపురం, జనవరి 19 : హీరా సుక జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 20న అంబేద్కర్ భవనంలో నిర్వహించే అత్యవసర సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనందర్‌రావు పిలునిచ్చారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు గొడం గంగారాం, సెడ్మకి సుభాష్, గేడం మాదవ్, సిడాం పురుషోత్తం, గేడం జనార్దన్, ఆర్క శేషరావు, మడావి దిగంబర్, గేడం దీపక్, కినక సతీశ్ తదితరులు ఉన్నారు.

శోభాయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఇబ్బందులుంటే డయల్ 100కు సమాచారం అందించాలి
- ఆదిలాబాద్, ఉట్నూర్ డీఎస్పీలు శ్రీనివాస్, నాగేందర్
- శాంతి కమిటీలతో సమావేశాలు

ఎదులాపురం : మాట్లాడుతున్న డీఎస్పీ పోతారం శ్రీనివాస్

ఉట్నూర్ : మాట్లాడుతున్న డీఎస్పీ నాగేందర్

ఎదులాపురం, జనవరి 19 : అయోధ్య రామ మందిరంలో ఈ నెల 22న ప్రాణ ప్రతిష్ఠాపన సందర్భంగా ఆదిలాబాద్‌లో నిర్వహించే శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీఎస్పీ పోతారం శ్రీనివాస్ సూచించారు. స్థానిక వన్‌టౌన్‌లో శుక్రవారం వివిధ ఉత్సవ కమిటీల సభ్యులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. పోలీసుల తరుపున అన్ని సహాయ సహకారాలు ఉంటాయని, అందరు కలిసిమెలిసి శోభాయాత్ర, వివిధ మందిరాల వద్ద నిర్వహించే కార్యక్రమాలు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఏ చిన్న గొడవ జరిగినా వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని తెలిపారు. అనంతరం వివిధ ఉత్సవ కమిటీల సభ్యులు వారి వారి సమస్యలను వివరించారు. ఆలయాల వద్ద ట్రాఫిక్‌జామ్ కాకుండా, ఆ రోజు వాహనాలకు జరిమానాలు విధించవద్ద కోరారు. అలాగే పట్టణంలోని నిర్వహించే ర్యాలీలలో తొపుడుబండ్లు సైడ్‌కు తీసివేయించాలని తెలిపారు. రైల్వే స్టేషన్ సమీపంలో మాంసం దుకాణాలను మూసివేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు ప్రమోద్‌కుమార్ ఖత్రి, మాధవ్, రాళ్లబండి మహేందర్, ఆదినాథ్, కొత్తవార్ రాజేశ్వర్, రాంకుమార్‌శర్మ, దినేష్ మటోలియ, హనుమండ్లు, బండారి సంతోష్, ఎం మహేందర్, సీఐలు కే సత్యానారాయణ, ఏ అశోక్, శ్రీనివాస్, ఎస్ఐలు కలీం, విష్ణువర్ధన్ ఉన్నారు.

ఉట్నూర్‌లో డీఎస్పీ..

ఉట్నూర్, జనవరి 18 : గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ అన్నారు. మండల కేంద్రంలోని హిందూ ధార్మిక సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. హిందూ ధార్మిక సంఘాల సభ్యులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు, ఆలయాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, జనవరి 19 : మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో రాములోరి అక్షింతలతో నిర్వహించే శోభాయాత్రలు, ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని ఉట్నూర్ సీఐ రామకృష్ణ పేర్కొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో హిందూ ఉత్సవ, ముస్లిం శాంతి కమిటీల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఉత్సవాల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ డీ సునీల్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్, జనవరి 19 : ఇచ్చోడ పోలీస్‌స్టేషన్‌లో సీఐ చంద్రశేఖర్ శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్, హిందూ వాహిని, విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఇచ్చోడ : కర పత్రాలు విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్ యూనుస్ సలీం

ఉట్నూర్, జనవరి 18 : తెలంగాణ గిరిజన గురుకుల కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరంలో సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్సీవో గంగాధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం ఆంగ్ల మాధ్యమం ఎంపీసీలో 40 సీట్లు, బైపీసీలో 40 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. పదోతరగతి విద్యార్థులు www.tgt gurukulam.telangana.gov.in, www.ttwreiscoe.cgg.gov.inలో రూ.200 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 5లోగా సమర్పించాలని సూచించారు. మొదటి స్క్రీనింగ్ టెస్ట్ ఫిబ్రవరి 18న, ఆబ్జెక్టివ్ పద్ధతిలో 160 మార్కులకు.., రెండో స్క్రీనింగ్ టెస్ట్ మార్చి 10న డిస్క్రిప్టివ్ పద్ధతిలో 150 మార్కులను ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు వివరించారు. అలాగే తెలంగాణ గురుకుల విద్యాలయాల్లో 2024-25కు గాను 5వ తరగతిలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న బాల, బాలికలు రూ.100 ఆన్‌లైన్ ఫీజు చెల్లించి, www.tgcet. cgg.gov.in ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రవేశ ప్రక్రియ ప్రారంభం ..

ఇచ్చోడ, జనవరి 19 : మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల బోథ్ బాలుర (ఇచ్చోడ)లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశ ప్రక్రియ ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ యూనుస్ సలీం తెలిపారు. అందుకు సంబంధించిన కర పత్రాలు విడుదల చేశారు. బోథ్ మైనార్టీ గురుకుల, కళాశాలలో అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. ఐదో తరగతికి 40 సీట్లు, ఇంటర్ ప్రథమ సంవత్సరం(హెచ్ఈసీ, సీఈసీ) 80 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే వివిధ తరగతుల్లో బ్యాక్‌లాగ్ సీట్లు ఉన్నాయని తెలిపారు. అర్హత గల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే గురుకుల పాఠశాల, కళాశాలకు వచ్చి కూడా దరఖాస్తులు అందజేయవచ్చని ప్రిన్సిపాల్ వెల్లడించారు.

మైనార్టీ గురుకులంలో..

ఉట్నూర్, జనవరి 19 : ఉట్నూర్ తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల బాలుర-1లో 5, 6, 7వ తరగతిలో ప్రవేశానికి అన్నికేటగిరీలకు గాను దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వెంకట ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 26వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో గానీ, నేరుగా పాఠశాలకు వచ్చిగానీ దరఖాస్తు సమర్పించాలని సూచించారు. వివరాలకు 79950 57873 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

పెద్ద సంఖ్యలో తరలిరావాలి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 19 : అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహించే భవ్య శోభాయాత్రను ప్రజలు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ ప్రజల తరపున ప్రతినిధిగా గోపాల కృష్ణ మఠం పీఠాధిపతి యోగానంద సరస్వతి అయోధ్యకు బయల్దేరారని తెలిపారు. ఈ సందర్భంగా యోగానంద సరస్వతి మాట్లాడుతూ.. మహా కార్యక్రమంలో పాల్గొనే అవకాశం దక్కినందుకు ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం యావత్ భారతదేశంలో అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారని, ఆదిలాబాద్‌లో ప్రతీ పల్లెలో నిర్వహించాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

EDUCATION

★ Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

కొలాం గ్రామాల్లో వైద్య శిబిరాలు

నార్నూర్ : మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది

భీంపూర్, జనవరి 19 : మండలంలోని ఇందూర్‌పల్లి, మందపల్లి, గుంజాల, లింగూడ, నీంగూడ కొలాం గ్రామాల్లో శుక్రవారం భీంపూర్ పీహెచ్‌సీ సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. అసంక్రమిత వ్యాధులు, క్షయ తదితర పరీక్షలు చేసి, మందులిచ్చారు. అరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. డాక్టర్ నిఖిల్‌రాజ్, హెచ్ఈవో లింగంపల్లి జ్ఞానేశ్వర్, సూపర్‌వైజర్ గంగాధర్, సిబ్బంది సుజాత, సరస్వతి, విష్ణు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

కొలాంగూడలో..

నార్నూర్, జనవరి 19 : ప్రధాన మంత్రి జన్‌జాతి ఆదివాసీ నాయ మహా అభియాన్ కార్యక్రమంలో భాగంగా గాదిగూడ మండలం కునికసా పంచాయతీ పరిధి కొలాంగూడలో గాదిగూడ పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. స్థానికులకు వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, సర్పంచ్ కొడప జంగు, హెచ్ ఈవో పవార్ రవీందర్, సిబ్బంది ఉమేశ్వరి, లక్ష్మి, సంధ్య, సురేశ్ ఉన్నారు.

పనులకు ప్రణాళికలు తయారుచేయాలి

ఉట్నూర్ రూరల్, జనవరి 19 : గ్రామ పంచాయతీలోల 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను అభివృద్ధి పనులకు ప్రణాళికలు తయారు చేయాలని ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు అన్నారు. మండలంలోని మత్తడిగూడలో శుక్రవారం సర్పంచ్ మడావి యశోద మోతీరాం అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మురుగునీటి కాలువలు, సీసీ రోడ్లు ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యమిస్తూ ప్రణాళికలు తయారు చేసి, పనులు చేపట్టాలన్నారు. దశలవారీగా గ్రామాల అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత సర్పంచ్, వార్డు సభ్యులదేనని పేర్కొన్నారు. అలాగే నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ సిడాం సోనేరావ్, వార్డు సభ్యులు, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలు మూసేయించాలి

బోథ్, జనవరి 19 : అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహిస్తున్నందున ఈ నెల 22న బోథ్‌లో మద్యం, మాంసం దుకాణాలు మూసి వేయించాలని వీహెచ్‌పీ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం సర్పంచ్ జీ సురేందర్‌యాదవ్‌కు వినతి పత్రం అందించారు. అలాగే బోథ్‌లోని ఆలయ పరిసరాలను 21, 22 తేదీల్లో శుభ్రంగా ఉంచాలని సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేశ్ వినతి పత్రం అందించారు. రెండు రోజుల్లో ఆలయాల్లో పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున భక్తులు హాజరవుతారని పేర్కొన్నారు.

నేటి నుంచి చిత్రలేఖనం, క్రీడా పోటీలు

ఎదులాపురం, జనవరి 19 : జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలల్లో ఈ నెల 20 నుంచి 24వ తేదీ వరకు చిత్ర లేఖనం, క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై అవగాహన కల్పిస్తూ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు.

కల్తీ సరుకులు విక్రయించొద్దు

ఇచ్చోడ(సిరికొండ), జనవరి 19 : దుకాణాదారులు, హోటళ్ల నిర్వాహకులు కల్తీ సరుకులను విక్రయించవద్దని సిరికొండ తహసీల్దార్ విజయ్‌కుమార్ ఆదేశించారు. సిరికొండ మండల కేంద్రంలోని హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఆర్ఎంపీ, మీ సేవ కేంద్రాలను శుక్రవారం ఆర్ఐ విలాస్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలం చెల్లిన కేక్‌లను, హోటళ్లలో ప్రభుత్వం అందిస్తున్న రాయితీ గ్యాస్ సిలిండర్లను ఉపయోగిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. అలాగే మీ సేవలో అధిక ధరలు తీసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రామనామ పారాయణం

బోథ్, జనవరి 19 : మండలంలోని కౌత (బీ) శ్రీ శబరి మాతాజీ ఆశ్రమంలో రామ నామ పారాయణం శుక్రవారం రెండో రోజుకు చేరుకున్నది. ఐదు రోజుల పాటు నిరంతరాయంగా భక్తులు రామ జప పారాయణం చేస్తున్నారు. అయోధ్యలో 22న జరగనున్న బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ పూర్తయ్యే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని భక్తులు తెలిపారు. మహిళలు, పురుషులు వేర్వేరుగా భజన సంకీర్తనలు ఆలపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కౌత (బీ), పొచ్చెర, కన్గుట్ట, కుమారి తదితర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

రాములోరి అక్షింతలతో శోభాయాత్ర

ఇంద్రవెల్లి, జనవరి19 : మండల కేంద్రంలోని ఆయా గ్రామాలకు చెందిన భక్తుల ఆధ్వర్యంలో రాములోరి అక్షింతలతో భారీ శోభాయాత్ర నిర్వహించారు. సమక గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజనులతోపాటు మండలంలోని ఆయా గ్రామాల భక్తులు, ప్రజలు శుక్రవారం అయోధ్య రాములోరి కలశం, అక్షింతలతో ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహారాజ్ కోరెంగా యశ్వంత్‌రావ్, గ్రామపటేల్ పెందూర్ భగవంత్‌రావ్, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

మాట్లాడుతున్న డీఈవో ప్రణీత

ఆదిలాబాద్ రూరల్, జనవరి 19 : జిల్లాకేంద్రంలోని రాంనగర్ కాలనీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలను డీఈవో ప్రణీత శుక్రవారం సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, రానున్న పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆమె వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

నేరడిగొండ, జనవరి 19 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సోయం బాపురావ్ అన్నారు. మండలంలోని నాగమల్యాల్ గ్రామంలో శుక్రవారం భారత్ సంకల్పయాత్ర కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు మోదీ సందేశాన్ని వీడియో రూపంలో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీముడు, పార్టీ జిల్లా నాయకుడు జీవీ రమణ, గొర్ల రాజు యాదవ్, మండల కన్వీనర్ సోసయ్య హీరాసింగ్, మండల నాయకులు తొడసం శంకర్, శేఖర్, ప్రశాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా విజయవంతం చేయాలి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 19 : సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 22న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుత కాంగ్రెస్ హయాంలోనైనా జిల్లాలోని పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు కుంటాల రాములు, గంగారెడ్డి, సట్వాజీ, రమేశ్, షేక్ పాషా పాల్గొన్నారు.

22న సెలవు ప్రకటించాలి

ఎదులాపురం, జనవరి 19 : ఆయోధ్య రామాలయంలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా 22న జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించాలని తెలంగాణ ఉపాధ్యాయ సంఘం(తపస్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సునీల్ చౌహాన్, వలభోజ గోపీకృష్ణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ రాహుల్ రాజ్‌ను కలిసి, వినతిపత్రం అందజేశారు. వారిలో నాయకులు మెట్పల్లి గోపాలకృష్ణ, చదల రాజేశ్, తొగరి ప్రకాశ్, కేశవ్, గోపాల్ తదితరులున్నారు. అలాగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటం పెట్టాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అధికార ప్రతినిధి నక్క రాందాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సిములు, కోశాధికారి లింగంపల్లి ప్రసన్నకుమార్, ఉపాధ్యక్షుడు కత్తి గంగాధర్ తదితరులున్నారు.

పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి

బోథ్, జనవరి 19 : గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా చేపట్టాలని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ సూచించారు. బోథ్‌లోని రైతు వేదికలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీలో 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేసి, ఆదర్శంగా నిలువాలన్నారు. జీపీల్లోని నర్సరీల్లో మొక్కల పెంపకానికి అనువైన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. రోడ్డు పక్కనున్న చెట్ల తొలగింపు, కాలువల్లోని పిచ్చిమొక్కలు, చెట్ల తొలగింపు చేపట్టాలన్నారు. ఎంపీడీవో సుశీల్‌రెడ్డి, ఎంపీవో జీవన్‌రెడ్డి, ఏపీవో జగ్దే రావు, కార్యదర్శులు, ఈజీఎస్ టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 19 : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్, డిప్యూటీ ప్రధా కార్యదర్శి గాజంగుల రాజు కోరారు. ఈ మేరకు శుక్రవారం కార్మికులతో కలిసి మున్సిపల్ కమిషనర్ శైలజకు వినతి పత్రం అందించారు. కార్మికుల పెండింగ్‌లో ఉన్న 2 నెలల వేతనాలు వెంటనే ఇప్పించి, ఇతర సమస్యలను పరిష్కరించాలన్నారు.

పాఠశాల భవనం మంజూరుచేయాలి

తాంసి(తలమడుగు), జనవరి 19 : పాఠశాల విద్యా కమిషనర్ శ్రీ దేవసేనను శుక్రవారం తలమడుగు జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సుంకిడి జడ్పీ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిందని, నూతన భవనం మంజూరు చేయాలని కోరుతూ ఆమెకు వినతి పత్రం అందజేశారు. వారి వెంట బజార్‌హత్నూర్ జడ్పీటీసీ నర్సయ్య ఉన్నారు.

కొనసాగుతున్న క్రీడలు

ఫుట్‌బాల్ ఆడుతున్న క్రీడాకారిణులు

ఉట్నూర్, జనవరి 19 : ఉట్నూర్ వేదికగా గురుకుల ఐఎస్ఎల్ రాష్ట్ర పోటీలు కొనసాగుతున్నాయి. వివిధ ప్రాంతాల నుచి వచ్చిన ఏడు సొసైటీల గురుకులాల క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. శుక్రవారం కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్, ఆర్చరీ, రన్నింగ్, హైజంగ్, లాంగ్ జంప్ తదితర పోటీలు సాగాయి. కబడ్డీలో ఎంపైర్ల నిర్ణయాలు తప్పు అంటూ పీటీల మధ్య వాగ్వాదాలు జరిగాయి. నిర్వహన కమిటీ రంగంలోకి దిగి సర్ది చెప్పారు. ఆర్చరీలో ఓవరాల్ చాంపియన్ గిరిజన గురుకుల స్టార్స్, ద్వితీయ స్థానంలో ఎంజేపీ, తృతీయ స్థానంలో ఈఎంఆర్ఈఎస్ నిలిచాయి. 1500 మీటర్ల విభాగంలో సంతోష్ (జేపీ నగర్)కు గోల్డ్ మెడల్, బసంత్‌కు (మత్కల్ పాఠశాల) సిల్వర్, హజ్‌యనాయక్ (దేవరకొండ పాఠశాల)కు తృతీయ స్థానంలో మెడల్స్ సాధించారు. డిస్కస్ త్రోలో రామకృష్ణ (ఎంబీఎన్ఆర్), గోల్డ్ మోడల్, ముబీన్ (ఖమ్మం) సిల్వర్, మురళీకృష్ణ (చిట్యాల్) తృతీయ బహుమతి సాధించారు. హైజంప్‌లో నేనావత్ దోని (దేవరకొండ) గోల్డ్, శివకుమార్ (లింగాల) సిల్వర్, శ్రీశైలం (మెదక్) తృతీయ బహుమతి అందుకున్నారు. డిస్కస్‌త్రో అండర్-17 బాలికల విభాగంలో అంజలి (తాండూర్) గోల్డ్, సిందూరి (లకంపూర్) సిల్వర్, జ్యోతిక(మందమర్రి) తృతీయ.., అండర్-17 లాంగ్‌జంప్ బాలికల విభాగంలో నిక్షిత (దుగ్గొండి) గోల్డ్, సరిత (ఎల్లందు) సిల్వర్, అంజలి (ఆసిఫాబాద్) తృతీయ.., 200 మీటర్ల బాయ్స్ అండర్-14 విభాగంలో ప్రవీణ్ (హుజుర్ నగర్) గోల్డ్, ఎర్మ లింగు (జాతర్ల) సిల్వర్, హీరకుమ్ర నగేశ్ (స్పోర్ట్స్ స్కూల్) తృతీయ.., అండర్-17లో రాజేశ్ (చిలుకూర్) గోల్డ్, శివప్రసాద్ (కొలికొండ) సిల్వర్, దుర్గేశ్ (బోధన్) తృతీయ.., అండర్-19లో భానుప్రసాద్ (లింగాల) గోల్డ్, గణేశ్ (లింగాల) సిల్వర్.., బాలికల అండర్-14 విభాగంలో శరణ్య (ఘట్‌కేసర్) గోల్డ్, శైలజ (ఆసిఫాబాద్) సిల్వర్, కావ్య (కూరవి) తృతీ బహుమతులు సాధించారు.

పత్తి కొనుగోళ్లు నిలిపివేత

ఇచ్చోడ, జనవరి 19 : ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జిన్నింగ్ మిల్లుల వద్ద నిర్వహిస్తున్న పత్తి కొనుగోళ్లను శనివారం నుంచి 22వ తేదీ వరకు నిలిపివేస్తున్నట్లు మార్కెట్ కమ